# ఎగురలేని విహంగం

లవ్ స్టోరీ

వర్షం కురుస్తోంది.

నింగీ నేలా మధ్య దూరాన్ని తగ్గించే వేదంలా ప్రశాంతతను నిశ్శబ్దంగా పలికిస్తూ వర్షం ఏ అందమైన జ్ఞాపకాన్నో అంతదూరం నుంచి మోసుకొస్తోంది. వర్షం కురుస్తున్నపుడంతా నా చుట్టూ ఆలోచనల ముసురు కప్పుకోవడం మామూలే.

వర్షం శబ్దంలో నిశ్శబ్దం కరిగిపోవడం — అంతకుమించిన అందం ఎక్కడుంది? హృదయం నిండా ప్రేమే వుందట ... ధమనులు ప్రియ మిత్రుని జ్ఞాపకాల్ని అపురూపంగా తీసుకెళుతుంటే సిరలు వాటిని ఆలోచనలుగా మార్చి అద్భుతంగా వెనక్కి తీసుకొస్తుంటాయి.

ఖచ్చితంగా చెప్పగలను నన్ను చూడగానే అతని కనువిదరల్లో మెరిసేది — అద్భుతమైన ఆనందమే తప్ప మరేదీ కాదని అతని ప్రతి మాటా జ్ఞాపకాల సంద్రంలో కదిలే ఓ కెరటం. అతని గురించిన ప్రతి ఆలోచనా నా జ్ఞాపకాల్లో నిత్యం కదలాడే మధురమైన సంగీతం. నాలుగేళ్ళ స్నేహంలో ఎంత ఆత్మీయతని పంచుకున్నామని; వర్షం కురిసే వేళ — అదే సమయమైనా ఒక నిముషమైనా కలుసుకొనేవాళ్ళం. అతడంత నిశ్శబ్దంగా నా కళ్ళల్లో ప్రశాంతతను ఇష్టపడేవాడు. అతడి పద్ధతులే చిత్రంగా వుంటాయి. అంతకుమించి ఇష్టంగా వుంటాయి. సినిమాలు అస్సలు చూడడతను. "ఆ మాత్రం ఎంటర్‌టెయిన్‌మెంట్ ఈ చుట్టుపక్కలున్న మనుషుల వింత ప్రవర్తనను చూస్తుంటే దొరుకుతుంది. అయితే ఈ వ్యక్తుల గురించి, సొసైటీ గురించి ఆలోచించకుండా వుంటేనే ఆరోగ్యానికి మంచిది" అంటాడతను. నేను భావుకతనెలాగైతే ఇష్టపడతానో అలాగే అతడు సంగీతాన్ని ఇష్టపడతాడు. నిశ్శబ్దాన్ని చెదరగొడుతూ అతడు దేవులపల్లి గీతాల్ని పాడుతుంటే ఎక్కడలేని తృప్తి నాకు లభించేది. అతడికో మంచి రేడియో వుంది కానీ ఎవర్నీ తాకనివ్వడు. చివరకు నన్ను కూడా.

తనంటాడు "ఇదో గొప్ప బహుమతి నాకు. జీవితంలో నేనెంత సాధించినా అపురూపమైన వస్తువు మాత్రం ఇదే. నాకు దీన్నందించిన వ్యక్తి జ్ఞాపకాల చిహ్నాన్ని ఎవ్వరూ తాకడానికి వీలు లేదు.



నేను మాత్రమే తన జ్ఞాపకాల్ని స్పృశించాలని మా అమ్మ కోరిక!!"

ఆ రోజు అర్థమైంది నాకు. అతడికి నా పట్ల నిర్లిప్తత ఎందుకుందో? అతడెంత ఆశావాదో అంతే వేదాంతి కూడా. బహుశా వేదాంతమే ఎక్కువేమో. అతడి గురించిన ఆలోచనా వర్షంలో తడవడం ఎప్పటికీ నాకిష్టమే. నాకో అనుమానం — "నేను ప్రేమించింది తన స్నేహాన్నా? సంగీతాన్నా? లేక వ్యక్తిత్వాన్నా?" అని. బహుశా అతడి నిజాయితీని ప్రేమించానేమో! అతడి నిజాయితీని భరించలేని సందర్భాలు కూడా వుండేవి.

ఓసారి నేనతన్ని "జీవితం నీకు ఏం నేర్పింది?" అని అడిగితే తను నవ్వుతూ, "జీవితం మనకేం నేర్పదు. మనమే జీవితానికి నేర్పాలి. జీవించడం అనేది దేనికో కాదు, జీవితం కోసమే" అని జవాబిచ్చాడు. అతనికి పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేద్దామని వెళ్ళేసరికి తను స్నానం చేసి తల తుడుచుకుంటూ "జిందగీ ప్యార్ కా గీత్ హై! జిసే హర్ దిల్‌కో గానా పడేగా" అంటూ పాడుకుంటున్నాడు. నన్ను చూడగానే పాట ఆపేశాడు. అప్రయత్నంగా నవ్వేశాను. టవలిస్తూ "ఏమిటీ వర్షాన్ని తోడుగా తీసుకొచ్చావ్! ఎప్పుడూ వర్షంలో తడవడమేనా? అసలు హెల్త్ గురించే ఆలోచించవ్. హెల్త్ జాగ్రత్తగా చూసుకో. అది మనకు పుట్టుకతో వచ్చిన ప్రాపర్టీ" అన్నాడు. తల తుడుచుకుంటూ గదంతా పరిశీలనగా చూశాను. ఎప్పుడొచ్చినా అలా పరిశీలించడం అలవాటయిపోయింది. అతడి రూం కూడా తనలాగే సింపుల్‌గా వుంటుంది. అతడికి పుస్తకాల పిచ్చెక్కువ. అతడి రూంలోని పుస్తకాలు "మేం తన ప్రాణం సుమా" అన్నట్లు అందంగా నవ్వుతుంటాయి. తల తుడుచుకోవడం అయ్యాక నేను పాలిథిన్ కవర్‌లో ప్యాక్ చేసుకొచ్చిన పుస్తకాన్ని తనకు ప్రెజెంట్ చేసి శుభాకాంక్షలు చెప్పాను. అతడు పుస్తకాన్ని చుట్టి వుంచిన అందమైన రంగుల కాగితాల్ని జాగ్రత్తగా విప్పుతుంటే ఇంద్రధనుస్సు గుర్తొచ్చింది. గుండె గదిలో దాచుకున్న అనిర్వచనీయమైన ఆనందదాయకమైన నా భావాలు గుర్తొచ్చాయి. తన చుట్టూ అల్లుకున్న నా కలలూ, కోరికలూ, ఆలోచనల అలలూ మాత్రమే కావివి - ఇది ఒక లోకాతీత భావవాహిని!

ప్రియనేస్తం! ఒంటరిగా రహస్యాల్ని నాకు నేనే పంచుకొనే సమయంలో నీవు నన్ను పరిచయం చేసుకొన్నావు. ఆకాశం పుస్తకంలో రంగుల హరివిల్లును చిత్రించి ఇచ్చావు. నదీసైకతాల్ని, హిమబిందువుల్నీ దగ్గర చేశావు. నీ పాట కోసం నడుస్తున్నప్పుడు ఆలోచనలు అలలుగా వస్తుంటాయి. అలకూఅలకూమధ్య కవిత్వం వుంటుంది. జీవితం నిండా కలలే వుంటాయి. ఏ స్ఫూర్తితోనో తెలియదు కానీ కళ్ళు నీ కోసం ఎదురు చూస్తుంటాయి. కవిత్వం నిండుగా వున్న అద్భుతాలే తెలుసనుకున్నావు. అద్భుతం వెనకున్న ఆనందం, ఋషిత్వం, వేదాంతం అన్నీ తెలుసు నాకు.

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

అనంతమైన దూరం మన మధ్య శాపంలా పరచుకున్నప్పటికీ అక్కడికి చేరుకుంటాను. నీ భావాల స్వరాలతో నాపై పాడే అనురాగ పూరితమైన ఆ పాటను స్వంతం చేసుకుంటాను. ఆ పాటలో నిండు జీవితం వుంటుంది. నీలాకాశం సాక్షిగా నువ్వు నేను జ్ఞాపకాల తోటల్లో కూర్చొని భవిష్యత్ గురించిన కలలు కంటుంటే వెక్కిరించి హఠాత్తుగా వెళ్ళిపోయే హరివిల్లును మళ్ళీ మళ్ళీ ఆహ్వానించాలని కళ్ళలోని నీ రూపాన్ని కనురెప్పల చాటున అలాగే పదిలంగా దాచుకోవాలని ఎన్ని ఆశలు? నా ప్రతి ఆలోచనా నీతోపంచుకోవాలమందని చెప్పానో లేదో... చిరుగాలికి నీ గురించే చెబుతుంటే అంత త్వరగా వేకువ మొదలవుతుందెందుకని? రాబోయే సూర్యుణ్ణి చూచి సిగ్గుతో జాబిల్లి పారిపోతుంది. మంచు తెరల మధ్య అప్పటిదాకా దాక్కున్న నిన్ను చూడాలని ప్రయత్నిస్తుంటాను. నీవు నాతో మాట్లాడే చోట నేస్తం నీ భావాలకు భాష్యాన్ని వెదుక్కుంటాను. చిరునవ్వుల పువ్వుల మధ్య నీ కోసమే అన్నట్టు నిలిచిన వర్షపు చుక్కల్ని నీకు అంకితం చేస్తాను."

అనుకున్నట్టే జరిగింది. అతను పుస్తకాన్ని చూడగానే ఆనందం మెరుస్తున్న కళ్ళతో నావైపు చూశాడు. "ఆత్రేయ సాహితి" అతడదే ఆశ్చర్యంతో అన్నాడు. "నీకింత గొప్ప ఆలోచనెలా వచ్చింది? డబ్బెక్కడిదీ?" చెప్పాలా వద్దా అని ఆలోచించాను. చివరికి ఓ అందమైన రహస్యాన్ని హృదయంలో దాచుకోవాలనే నిర్ణయించుకున్నాను. ఆ తర్వాత కూడా ఎప్పుడూ టైప్ చేసి ఆ డబ్బు సంపాదించాననే రహస్యాన్ని చెప్పనేలేదు.

అతడు మొదటి పేజీని తిప్పగానే అక్కడ నేను రాసింది చదివి ఉలిక్కిపడ్డాడు ... అతడు ప్రదర్శించే భావాలు సంతోషానికి చిహ్నాలనుకున్నా కానీ అది నిర్లిప్తతకు సాక్ష్యాలని ఆ తర్వాత అతని మాటల ద్వారా తెలిసింది.

"నీకూ పట్టిందా ఈ పిచ్చి?" అతని మాటలకు అదిరిపోయాను. అయోమయంగా ఒకింత ఉక్రోషంగా అడిగాను. "ఏం రాసానని"? "అలా ఫీల్ అవుతున్నావ్. చదువు" అంటూ పుస్తకాన్ని చ్చాడు. ఒక రాత్రంతా కూర్చొని ఎన్ని రకాలుగా తన పట్ల నాకున్న భావాల్ని తెలియచేయొచ్చో, అన్ని రకాలుగా ఆలోచించి చివరకు నా భావాలకో అందమైన రూపాన్ని కల్పించి —

I want to touch the horizon of your heart with my wet love


త్వరలో!
అతి త్వరలో!!

టీనేజ్ రీడర్స్ కోసం
ఓ కాలేజీ విద్యార్థిని
రాస్తున్న సీరియల్...


అని రాస్తే నన్నో పిచ్చిదానిగా చూస్తున్నాడతను. నేనలా వుండగానే అతడన్నాడు. అతని మాటల్లో వున్నది నిర్లక్ష్యమో, విసుగో లేక వేదాంతమో నాకు అర్థం కాలేదు. "రమ్యా! స్నేహంలో దేన్నయినా సహిస్తాను. భరిస్తాను. కానీ 'ప్రేమ'ను మాత్రం నా జీవితానికి అన్వయించుకోలేను. ప్రేమించడానికి నాకేం అర్హతుందని? నా స్నేహంలో నీవు మీ ఇంటి పరిస్థితుల్ని, ఆలోచనల్ని తాత్కాలికంగా దూరంగా నెట్టేసి మనసారా నవ్వుకునే దానివి. ఆ ఆనందాన్ని స్వంతం చేసుకోవాలనే కదూ నీ ఆశ! నీది స్వార్థం కాదా? నేనొకటి అడగనా? ఏ నమ్మకంతో నాపై ఆశలు పెట్టుకున్నావ్? ప్రేమ గురించి నాకేం పెద్దగా


రచయిత్రి చిరునామా
పి. మంజరి
C/o. కె.వి. నాగయ్య,
ఫారెస్ట్‌గార్డ్
6-63, గుడియాత్తం రోడ్
పలమనేరు - 517 408


తెలియదు కానీ, ఏదో ఆశించడం మాత్రం ప్రేమ కాదని తెలుసు. Secreat of work చదివావు కదా? వివేకానంద చెప్పింది గుర్తులేదా?

Real love makes us unattached where ever there is attachment
clinging to the things of the world you must know that is in all
physical love an attra- ction among particles of matter.

మరో విషయం- నేను నీ నుంచి స్నేహాన్ని మాత్రమే ఆశించలేదు. ప్రశాంతతను కూడా ఆశించాను. నీ కళ్ళ వెనకున్న ఆలోచనలు ఒకింత తెలిసినవే అయినప్పటికీ వాటి గురించి నేనెప్పుడూ ఆలోచించలేదు. అసలు నీ గురించే నేను ఆలోచించలేదు తెలుసా! కొన్ని విషయాల్లో ఆలోచించకుండా వుంటేనే బాగా రియాక్ట్ అవుతాం. నేను ఆస్వాదించింది కేవలం నీ కనురెప్పల నిశ్శబ్దాన్ని. కళ్ళలోని నిండిన భావాలివి. బహుశా ఆశల భాగం ఎక్కువేమో! వ్యక్తిని ప్రేమించడం కన్న నీ


మట్టూ వున్న పరిస్థితుల్ని, జీవితం ప్రతి కదలికని ప్రేమించు మనసుకు స్వాంతన లభిస్తుంది. ప్రేమ అందమైన వాస్తవం. అందులో అద్భుత మైన సహజత్వం, అనంతమైన ఆశావాదం వుం టాయని నువ్వోసారి అన్నావ్. ప్రేమ పట్ల నీకున్న సున్నిత భావాలకి అతీతంగా నాకో భాష్యం తెలుసు- చెప్పనా?
Love is just a trick of heart to fool the mind!''

తనేమిటో అర్థం కాకపోయినా అతని మాటలు విన్న తర్వాత తను నాకు మరీ నచ్చాడు. అప్పటికప్పుడు ఏం ఆలోచించలేక సెలవు తీసు కుని ఇంటికొచ్చేశాను. అందమైన నాలుగైదు రాత్రులు ఈ విషయమై ఆలోచించడంలో ఖర్చు య్యాయి. కాలాన్ని నా కోసం ఖర్చు పెట్టుకోవ డానికి అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే అందులో గొప్ప భావం వుంటుంది. అనుభవించ దలచుకుంటే అన్నీ రమ్యమేనట. నేనో నిర్ణయాని కొచ్చి అతడితో మాట్లాడుదామని బయలు దేరాను. నేనక్కడికి వెళ్ళేసరికి అతని రూంకి తాళం వేసి వుంది. ఇంటి ఓనరు మాత్రం అక్కడే నిలబడి వున్నాడు. రవివర్మ విషయం విషయం అడగబోతుంటే ఆయనే అన్నాడు. ''వ ర్మ వెళ్ళిపోయాడమ్మా! కనీసం మాట మాత్రమైనా చెప్పకుండా నాలుగేళ్ళ పరిచయాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా ఇదిగో ఈ చిన్న ఉత్తరమొకటి తలుపు సందులో వుంచి ఊరికెళ్ళి పోయాడు. నా దగ్గర డూప్లికేట్ కీస్ ఉన్నాయన్న విషయం తనకు తెలుసు. అందుకే తను **lock** చేసుకు వెళ్ళాడట. క్షమించమని రాసాడు!''

ఆపై ఆయన మాటలు వినలేకపోయాను. రవివర్మ వెళ్ళిపోయాడన్న ఆలోచనే నన్ను తీవ్రం గా బాధిస్తోంది. ఏం మాట్లాడాలో తోచ లేదు. ఆయనన్నడిగితే తెలిసింది. అతను తెల్లవారు ఝామునే వెళ్ళిపోయాడని నాలుగేళ్ళ పరిచయం నాలుగైదు గంటల ముందుగా హఠాత్తుగా చెదిరి పోయిందని తెలిస్తే ఎవ్వరు మాత్రం భరించ గలరు? అతని గురించిన భావాల పందిరిని తయారు చేసుకొని అనుక్షణం జ్ఞాపకాల వర్షంలో తడవడమొకటేనేమో ఈ జీవితానికో గొప్ప వ రం.

పూర్తి చేసుకున్న డిగ్రీతో అద్భుతమైన జ్ఞాప కాల్నందించి తన అడ్రస్సయినా ఇవ్వకుండా వెళ్ళి పోయాడు. ఆటోగ్రాఫ్ అడిగితే అతడన్నాడు.
''If you Permit, my memory is itself an Autograph to you''

అతని గురించి ఆలోచిస్తుంటే ఏడుపొస్తుందనుకున్నా కానీ అనిర్వచనీయమైన నా భావాలు కన్నీళ్ళ రూపంలో రాలేక, ఆగలేక కనురెప్పల తీరం వద్దే ఘోషిస్తున్నాయ్. చేతకానప్పుడు కోపం ఏడుపుగా మారుతుందేమో. నేను ఆలోచనల్లో వుండ గనే ఇంటి ఓనర్ కేస్ తెచ్చాడు. రూంలోకి ఎంటరవ గానే నా చూపులు అప్పట్లోలా రూం లోకి పరుగెత్తాయి. ఏముందని? ఓ చిన్న అట్ట పెట్టె.




దానిపై నా పేరు రాసి వుంది. మరో చిన్న సైజు క్యాష్ బ్యాగ్ ఇంటి ఓనర్ గారి కోసం వుంచాడు. అట్టపెట్టెను తీసుకొని, ఓనరు గారికి చెప్పి ఇంటికొచ్చేశాను. ఈ మాత్రం వ్యవధిని భరించలేనట్టు అట్టపెట్టెను విప్పాను. లోపల నేను తనకిచ్చిన 'ఆత్రేయ సాహితి' వుంది. కాదు- నేనిచ్చింది తనే వుంచుకున్నాడు. ఇది వేరే కాపీ. మొదటి పేజీలో రాశాడు. తిలక్ ''అమృతం కురిసిన రాత్రి'' నుండి.

ఆ రోజుల్ని తలచుకున్నపుడల్లా
ఆనందం లాంటి విచారం కలుగుతుంది
నేటి హేమంత శిథిల పత్రాల మధ్య నిలిచి
నాటి వాసంత సమీర ప్రసారాల తలచి
ఇంతేకదా జీవితం అన్న చింత
అంతలోనే ముగిసిందన్న వంత
చెమ్మగిల్లే నా కళ్ళని ఎవరైనా చూస్తారేమో అని చెదరిన మనస్సుతో యిటుతిప్పుకుంటాను.

మొత్తం పుస్తకం అంతా తిరగేశాను. ఇంకేం రాయలేదు. అట్ట చివరి భాగాన మాత్రం రాసాడు.

''ప్రతి కలయికా ఒక విడిపోవడానికి నాంది మాత్రమే'' ఆ తర్వాత అతని భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఓ సారి నాకతడు తన భవిష్యత్ గురించి అడిగితే అతడన్నాడు.
''I Want to earn my life''

ఆ భావంలో స్థిరత్వం నాకింకా గుర్తుంది. ఆ తర్వాత అనిపించింది. అసలు మా మధ్య పరి చయమే లేకుంటే బాగుండేదని, ఏదైనా ఒకసారి అనుభవించి దూరం అయితే కంట్రోల్ చేసు కోవడం కష్టం.

వర్షం కురుస్తోంది.

నింగి నేలా మధ్య దూరాన్ని తగ్గించే వేదంలా ప్రశాంతతను నిశ్శబ్దంగా పలికిస్తూ వర్షం ఏ అందమైన జ్ఞాపకాన్నో అంత దూరం నుంచి మోసుకోస్తోంది. ''మానవ హృదయంపై కాలా నికి ఏ దయా లేదు. జ్ఞాపకం వుంచుకోవాలనే దాని విచారకరమైన ప్రయత్నాన్ని చూసి నవ్వు తుందట'' చలం ఎంత బాగా చెప్పాడు.

ఎక్కడ్నుంచో చిన్నగా వినిపిస్తూందా పాట. వ ర్షం శబ్దంలో నిశ్శబ్దం కరిగిపోతుంటే అంతలో మొదలయిందా పాట.

తొలకరి ఒక మబ్బు తొంగి చూచింది
మబ్బులో ఒక మెరుపు మెరిసి పోయింది
పెరటిలో ఒక జల్లు కురిసి వెలిసింది.
ఏ కొమ్మ మీదనో, ఎండ తాకిన పిట్ట
ఏదో త్రోవను పట్టి ఎగిరిపోయింది
ఏరువాక నాటి కేదాది దాటింది.
ఎదురు చూచి గుండె చెదిరిపోయింది.
చిట్టా పిట్టా ముద్దుపెట్టుకున్నాయి.
గోవులన్నీ ఇళ్లు చేరుకున్నాయి.
ఏటి గాలికి చిలక లెగిరిపోయాయి
ఎందుకో నా ఆశలెగిరి పోయాయి.

★

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్